ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 4 | సంచిక: 18 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 2 మే 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# యాదగిరిగుట్టకు వెళ్లొస్తుండగా ఘోర ప్రమాదం





**ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి మృతి**

**మరొకరికి తీవ్రగాయాలు - తీవ్రంగా గాయపడిన మహిళ ఆస్పత్రికి తరలింపు**

**ఓఆర్ఆర్ ఎగ్జిట్-16 వద్ద ఆగివున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు**

**హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం)**

శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయి, నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీసారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు. మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరంతా యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

## భారీగా పెరిగిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు

**ఒక్కసారిగా రూ. 993 పెరిగిన సిలిండర్ ధర..**

**యథాతథంగానే 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ రేటు**

**న్యూఢిల్లీ, హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం)**

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నేపథ్యంలో.. భారత్‌లో గ్యాస్ సిలిండర్ ధరలు మరోసారి భారీగా పెరిగాయి. పశ్చిమాసియాలో అమెరికా- ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలతో.. క్రూడాయిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్న సంగతి తెలిసిందే. కిందటి రోజు నాలుగేళ్ల గరిష్ఠ స్థాయిలకు కూడా చేరాయి. ఈ క్రమంలో దేశీయంగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు షాకింగ్ నిర్ణయం తీసుకున్నాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇక్కడ వాణిజ్య అవసరాలకు వినియోగించే కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరల్ని రికార్డు స్థాయిలో పెంచేశాయి. ఒక్కసారిగా రూ. 993 మేర పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో ఒక్కరోజులో ధర పెరిగింది లేదు. సరిగ్గా దేశంలో 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక.. రికార్డు స్థాయిలో కేంద్రం ధరల్ని పెంచడం గమనార్హం. ఏప్రిల్ 29న పశ్చిమ్



బెంగాల్‌లో ఆఖరి విడతతో పోలింగ్ ముగిసింది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

ప్రస్తుతం దేశ రాజధాని న్యూఢిల్లీలో రూ. 993 పెరగ్గా.. 19 కిలోల సిలిండర్ ధర రూ. 3071.50 కి చేరింది. అంతకుముందు వరకు ఇది రూ. 2078.50 గా ఉండేది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో రూ. 2031 నుంచి రూ. 3024 కు ఎగబాకింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా రూ. 993.50 పెరగ్గా.. ఇది రూ. 3,251.50 కి చేరింది. హైదరాబాద్‌లో ఏప్రిల్ నెలలో 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ. 2,321 గా ఉండగా.. ఇప్పుడు ఇది రూ. 3315కు చేరిందని తెలుస్తోంది.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె కాలానికి వేతనం

**ఆర్టీసీ కార్మికులకు రేవంత్ 'మేడే ట్రీట్'**

**అధికారులకు కీలక ఆదేశాలు**

**హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో కూడిన నిర్ణయం తీసుకున్నారు. కార్మిక సంఘాల అభ్యర్థనను మన్నిస్తూ, ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను పరిష్కరిస్తూ వారికి తీపి కబురు అందించారు. ఇటీవల ఆర్టీసీ కార్మికులు చేపట్టిన మూడు రోజుల సమ్మె కాలాన్ని పరిగణనల్లోకి తీసుకుని, ఆ మూడు

మొదటి పేజీ తరువాయి...

రోజులకు సంబంధించిన వేతనాలను వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. దీంతో వేల సంఖ్యలో ఉన్న కార్మికులకు ఆర్థికంగా ఊరట కలగనుంది. సమ్మె సమయంలో కార్మికులపై నమోదైన పోలీసు కేసులను కూడా పూర్తిగా ఎత్తివేయాలని సీఎం ఆదేశించారు. ఈ కేసుల వల్ల ఇబ్బందులు పడుతున్న కార్మికులకు ఇది పెద్ద ఊరటనిచ్చే నిర్ణయం. కార్మిక సంఘాల నాయకులు ఇటీవల ముఖ్యమంత్రిని కలిసి



విన్నవించడంతో ఆయన సానుకూలంగా స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నారు.

**మంత్రి, అధికారులకు ఆదేశాలు..**

ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయాలను వెంటనే అమలు చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంబంధిత ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. వేతనాల చెల్లింపు, కేసుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఆర్టీసీ కార్మిక సంఘాలు మరియు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తా

**తెలంగాణ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్**



**హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ ..మిగతా 2లో

## కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్




**రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే**

**సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది**

**120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు**

**మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయీల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ ..మిగతా 2లో

**సనత్ నగర్ టిమ్స్‌లో ఓపీ సేవలు ప్రారంభం** 2

**ఇజ్రాయెల్‌కు 6500 టన్నుల సైనిక సామగ్రి: ట్రంప్** 2



# కులమత వివక్ష లేని సమానత్వమే బుద్ధుని ప్రధాన సందేశం

**నేటి సమాజానికి బుద్ధుని బోధనలు అవశ్యం**

**జనగామ అభినందన కల్చరల్ సొసైటీ**

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 01 (ప్రభాత ఉదయం):**

గౌతమ బుద్ధుడు చూపిన శాంతి, అహింస, సమానత్వ మార్గాలు మానవాళి అభివృద్ధికి మూలస్తంభాలని పలువురు సామాజిక వేత్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం 'కవులు కళాకారుల ఐక్యవేదిక' భాగస్వామ్య సంస్థ అయిన 'అభినందన కల్చరల్ సొసైటీ' ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని బతుకమ్మ కుంటలో ఉన్న బుద్ధ విగ్రహం వద్ద బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిలా సోమనర్సింహాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రీతిదయాళ్, టిజిఎ జనగామ



బుద్ధ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న కవులు

జిల్లా అధ్యక్షుడు సి. హెచ్. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవుడు తన బాధల నుండి విముక్తి పొంది, సరైన జీవన విధానాన్ని అలవర్చుకోవడానికి బుద్ధుడు సూచించిన అష్టాంగ మార్గాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. లోకం దుఃఖమయమని, కోరికలే దుఃఖానికి కారణమని, వాటిని జయించడం ద్వారానే ప్రశాంతత లభిస్తుందని వివరించారు. అహింసను పాటించాలని, దొంగతనం, అసత్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బుద్ధుడు ప్రబోధించినట్లు గుర్తు చేశారు. కులమత వివక్ష లేని సమానత్వమే బుద్ధుని ప్రధాన సందేశమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, జె.ఎస్.కె. మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఆర్.ఎస్.ఆర్. ఫౌండేషన్ రంగరాజు ప్రసాద్, వ్యాఖ్యాత డాక్టర్ వేముల సదానందం, మయోజు కృష్ణమూర్తి, దిగోజు శ్రీలక్ష్మి, చిలుమోజు తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం వ్యాప్తంగా ఎగిరిన ఎర్రజెండాలు

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 01 (ప్రభాత ఉదయం):**

జిల్లా లోని దేవరుప్పుల మండల వ్యాప్తంగా సిపిఐ, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక హమాలీ సంఘం భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కడవెండి కామారెడ్డి గూడెం,దేవరుప్పుల. కోల్కొండ, పెద్దమడూర్, నిర్మల, సీతారాంపురం, చౌడూర్, మాదాపురం, ధర్మాపురం, కొత్తవాడ,తదితర గ్రామాలలో ఎ్ర జెండా లు ఎగురావేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కడవెండి శాఖ ఏఐటీయూసీ హమాని కార్మిక సంఘం అధ్యక్షుడు మైనాల అశోక్. కార్యదర్శి భాష్పాక నవీన్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు భాష్పాక కుమార్, ఎడ్ల సోమనారాయణ, ఎండి యాక్ పాషా, బాష్పాక పరశురాములు, పాల్గొన్నారు.





కడవెండి లో మేడే కార్యక్రమంలోపాల్గొన్న సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు




## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1(ప్రభాత ఉదయం)**

గ్రామాల్లో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కేటిదొడ్డి మండలం నాయకులు అన్నారు. శుక్రవారం కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. రైతుల సంక్షేమం కోసం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, ప్రభుత్వం సూచించిన తేమ శాతంతో కేంద్రానికి తీసుకురావాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజేష్, నారాయణరెడ్డి, నక్క శేఖర్ నారాయణ రెడ్డి, గోవింద్ రెడ్డి, మహిళా సంఘం నాయకులు,, గ్రామ రైతులు పాల్గొన్నారు.






## బొల్లారంలో ఘనంగా మేడే వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్**

**మేడే సందర్భంగా రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆరు లక్షల సొంత నిధులతో వెయ్యి మంది కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం**

**పటాన్ చెరు,మే 1 (ప్రభాత ఉదయం):**

బొల్లారం పారిశ్రామికవాడలో "మే డే" వేడుకలను శుక్రవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి యూనియన్ జెండాలు ఆవిష్కరించి కార్మికులకు మే'డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. బొల్లారం డివిజన్ ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరైన కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించి, సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఆటో యూనియన్ నాయకుడిని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బొల్లారం పారిశ్రామిక వాడలో డిస్పెన్సరీ తీసుకువచ్చేలా కృషి చేయాలని కాటా శ్రీనివాస్ గౌడ్ ను కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ చట్టాలతో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కార్మికుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని కాటా శ్రీనివాస్ గౌడ్ కార్మిక నాయకులకు హామీ ఇచ్చారు. మే'డే సందర్భంగా కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి ఆరు లక్షల సొంత నిధులతో వెయ్యి మంది కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందితే డెత్ ఇన్సూరెన్స్ కింద అయిదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్'తో పాటు వైద్య ఖర్చులకు యాభై వేల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. ఇన్సూరెన్స్'కు సంబంధించిన పత్రాలను ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం డివిజన్ మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎం.పీ.టీ.సీలు, మాజీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, మా అంభి మహిళా సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో మహిళలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రం లో మేడే దినోత్సవం

## మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేంత వరకు ఉద్యమాలు నిర్వహిద్దాం

**సీపీఎం సీఐటీయూ జిల్లా కార్యదర్శి లు మోకు కనకా రెడ్డి సుంచు విజేందర్ లు కార్మికులకు పిలుపు**

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 01 (ప్రభాత ఉదయం):**

"ప్రపంచ కార్మిక చరిత్రలో మేడే ఒక విప్లవాత్మక మలుపుఅని, చికాగో అమరవీరుల త్యాగాల పునాదుల మీద సాధించుకున్న 8 గంటల పని స్థానంలో 12 గంటల పని తీసుకువచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలపై,లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, కార్మిక హక్కుల కోసం,మెరుగైన సమాజం కోసం కార్మిక లోకం మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలనీ సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ లు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో ఎసి రెడ్డి నగర్ ధర్మకంచ వెంకన్న కుంట తహసిల్దార్ ఆఫీస్ మున్సిపల్ ఆఫీస్ కలెక్టర్ ఆఫీస్ చమన్ రైల్వే స్టేషన్ గెస్ట్ హౌస్ సిపిఎం సిఐటియు జిల్లా కార్యాలయాల పైన సిపిఎం సిఐటియు జెండాలను ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు చిందించిన రక్తం ఫలితంగానే నేడు మనం అనుభవిస్తున్న హక్కులు లభించాయనీ యాజమాన్యాల దోపిడీకి వ్యతిరేకంగా, కనీస వేతనం కోసం, పని గంటల పరిమితి కోసం ఎగిసిన ఆ ఎర్రజెండా 140 సంవత్సరాలు గడిచిన నేటికీ ప్రపంచవ్యాప్తంగా పీడిత వర్గాలకు నిత్య పోరాట స్ఫూర్తిగా నిలుస్తోందనీ తెలిపారు. మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న దోపిడీ అణువేతలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గం ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య, బొట్ల శేఖర్, సిపిఎం సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అజారుద్దీన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కచ్చి గళ్ళ వెంకటేష్, గంగరబోయిన మల్లేష్ రాజ్, ఎలగందుల సతీష్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణ లింగం, పందిళ్ళ కళ్యాణి, మంగ బీరయ్య, బోట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, పాము కుంట్ల చందు, మాజీ కౌన్సిలర్ బొట్ల సుగుణ, సిఐటియు నాయకులు పెద్ద గళ్ళ సుధాకర్, శివరాత్రి రాజు, చీర శ్రీను, గుండె మల్లేష్, యాకయ్య, రాగళ్ల అంజయ్య, విజేందర్, సైదులు, బండారు శంకర్, సునీత, అశోక్, భాస్కర్, శ్రీలత, భూనాద్రి వెంకటేష్, రాగల్ల రామ్ నరసయ్య, ఉపేందర్, కర్రె రాములు, తదితరులు పాల్గొన్నారు.ు



## మేడే పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులకు ఆత్మీయ సత్కారం

**పటాన్ చెరు,మే 1 (ప్రభాత ఉదయం):**

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే ను పురస్కరించుకుని జిన్నారం మున్సిపల్ పరిధిలోని సోలక్ పల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు ఆత్మీయ సత్కారం అందుకున్నారు. అదే గ్రామానికి చెందిన అతినారం రేణుక, పెంటేష్ గౌడ్ దంపతులు కార్మికులకు శాలువాలు కప్పి మిఠాయిలు అందిస్తూ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర గ్రామ పారిశుద్ధ్య కార్మికులదేనని ఎండనకా, వాననకా చలికి లెక్కచేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమించేది పారిశుద్ధ్య కార్మికులేనని వారి సేవలను వెలకట్టలేమని పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రసంశించారు. కాగా సకాలంలో వేతనాలు అందక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,మే డే సందర్భంగా ప్రభుత్వం కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో మహేష్ ,సత్యనారాయణ గౌడ్ ,నరసింహులు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మే డే వేడుకలు

**పటాన్ చెరు,మే 1 (ప్రభాత ఉదయం):**

కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా జిన్నారంలో ఘనంగా కార్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా 18వ వార్డు కౌన్సిలర్ దిన ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దీన ప్రవీణ్ కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించి, కార్మికులతో స్వీట్లు పంచుకొని వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కౌన్సిలర్ దీన ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మికుల హక్కులను నెరవేర్చాలని ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం ప్రతి కార్మికునికి కల్పించే దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని, దేశం బాగుండాలంటే కార్మికులదే ముఖ్య భూమిక అని తెలిపారు. మున్సిపాలిటీలలో కార్మికులకు సక్రమంగా వేతనాలను ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్

మొదటి పేజీ తరువాయి...

బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తా

మొదటి పేజీ తరువాయి...

శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. "నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. "ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తాం" అని ఆయన పేర్కొన్నారు.

1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.




## సనత్ నగర్ టిమ్స్‌లో ఓపీ సేవలు ప్రారంభం

**హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం)**

పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సనత్ నగర్ టిమ్స్ ఆసుపత్రిలో ఓపీ సేవలు ప్రారంభమయ్యా యి. వైద్యారోగ్య శాఖమంత్రి దామోదర్ రాజ నర్సింహ ఆదేశాలతో ఓపీ సేవలు ప్రారంభిం చారు. 22 విభాగాల్లో ఈ సేవలు అమల్లోకి వచ్చాయి. ట్రయల్ రన్‌లో భాగంగా నెలపాటు సేవలు ఉండనున్నాయి

# కనుల పండుగగా క్రికెట్ టోర్నమెంట్






జర్నలిస్టుల క్రికెట్ పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు, రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్ లతో పాటు శ్రీనివాస్ గౌడ్ లు



ట్రోఫీ లను తీసుకుంటున్న క్రీడాకారులు



పాల్గొన్న కుటుంబ సభ్యులు

### జర్నలిస్టుల క్రీడా స్ఫూర్తి భేష్... రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్
### రాజేంద్రనగర్ జర్నలిస్టులు ఆదర్శం.. తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్ , మే 1 (ప్రభాత ఉదయం) :**

ఒక వైపు సన్ లైట్.... మరోవైపు ఫ్లడ్ లైట్స్.... పచ్చిక బయలు.. ఆహ్లాదకరమైన వాతావరణంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం కన్నుల పండుగ జరిగింది. శివరాం పల్లి లోని విజయానంద్ స్టేడియం వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్ ఉదయం 6 గంటల నుంచి రాత్రి పొద్దుపోయే వరకు రసవత్తరంగా సాగాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో గద్దె యాదగిరి టీం ఘనవిజయం సాధించింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గద్దె యాదగిరి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతిని వర్కాల చందు టీమ్ గెలుచుకున్నారు. మైలార్ దేవులపల్లి తాజా మాజీ కార్పొరేటర్ బీజేపీ సీనియర్ నాయకుడు తోకల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఉదయం జ్యోతి వెలిగించి టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు.

**డీసీపీ ఎస్ శ్రీనివాస్**

విజేతలకు బహుమతులను పథకాలను అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ ద్వారా రాజేంద్రనగర్ జర్నలిస్టులు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్న విధానం అభినందనీయమని ప్రశంసించారు. క్రీడలు మానసికల్లాసాన్ని కలిగించడమే కాకుండా వ్యక్తుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని మరింత పెంపొందిస్తాయని ఆయన అన్నారు. క్రీడా పోటీలను నిర్వహించడం వంటి మంచి పనులు చేస్తున్న జర్నలిస్టులకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు, రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్, దేవాదాయ శాఖకు చెందిన శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు మ్యాడమ్ మధుసూదన్ , జర్నలిస్టులు నాయకులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సహకారం తో జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు బహుమతులు :**

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సహకారంతో జర్నలిస్టు కుటుంబ సభ్యులకు బహుమతులను అందజేశారు. సుమారు 70 మంది జర్నలిస్టు కుటుంబ సభ్యులకు ఖరీదైన చీరలను కానుకగా బహుకరించారు. అందుకు సహకరించిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

క్రీడా పోటీల సందర్భంగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు టీ యూ డబ్ల్యూ జె రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి సూర్య నారాయణ బోజనాలను ఏర్పాటు చేశారు. జర్నలిస్టు పి సూర్య కిరణ్ టెంట్ హౌస్ సామాగ్రిని వేయించారు. మరో జర్నలిస్టు కరుణాకర్ క్రీడాకారులకు టీ షర్ట్ లు, హాట్ బాక్స్ లు బహుకరించారు. అనిల్ క్రికెట్ కిట్టు, ప్రేమ్ రాజ్, బాలసుబ్ర మన్యం లు లస్సీ, టీ లను, గద్దె యాదగిరి మంచి నీటి సౌకర్యం, రవి అల్పాహారం, రామకృష్ణ చిన్నారులకు బహుమతులు, ఏపీ చారి రూ 10 వేలు, అందచేశారు

## కన్నకూతురిపై అఘాయిత్యానికి పాల్పడిన కసాయి తండ్రికి 20 ఏళ్ల జైలు శిక్ష

### జీడిమెట్ల పోలీసుల చురుకైన దర్యాప్తు.. బాధితురాలికి రూ3 లక్షల పరిహారం అందించాలని ప్రభుత్వానికి ఆదేశం

**శేరిలింగంపల్లి : మే1, (ప్రభాత ఉదయం)**



వావివరుసలు మరిచి కన్నకూతురిపైనే లైంగిక దాడికి పాల్పడిన ఓ కసాయి తండ్రికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ 35 వేలు జరిమానా విధిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు సంచలన తీర్పునిచ్చింది. సైబరాబాద్ క్రైమ్ డీసీపీ ఏ. ముత్యం రెడ్డి తెలిపిన వివరాలను ప్రకారం బీహార్ రాష్ట్రం, బక్సర్ జిల్లాకు చెందిన అస్గర్ అలీ (37) జీవనోపాధి కోసం 2019లో హైదరాబాద్‌కు వలస వచ్చి, జీడిమెట్ల పరిధిలోని సుభాష్ నగర్ గంపాల బస్తీలో నివాసం ఉంటున్నాడు. కూలి పనులు చేసే అస్గర్ అలీకి మద్యానికి బానిసై భార్యాపిల్లలను వేధించే వాడు. ఈ క్రమంలో తన 15 ఏళ్ల పెద్ద కుమార్తెపై కన్నేసిన నిందితుడు ఆమెను భయపెట్టి గత ఏడాది మే నెలలో రెండుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. తండ్రి బెదిరింపులకు భయపడి బాధితురాలు ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేదు. గత ఏడాది మే 6వ తేదీన భార్య భోజనానికి ఇంటికి వచ్చిన సమయంలో చిన్న కుమార్తె జరిగిన విషయాన్ని తల్లికి వివరించింది. తన తండ్రి గతంలో పెద్దక్కపై అఘాయిత్యం చేశాడని చెప్పడంతో విస్తుపోయిన తల్లి కూతురిని ప్రశ్నించగా అసలు నిజం బయటపడింది. నిందితుడిని నిలదీయగా పొరపాటు జరిగిందని చెబుతూ అక్కడి నుంచి పారిపోయాడు. దీంతో బాధితురాలి తల్లి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**పోలీసుల దర్యాప్తు వేగవంతం చేసి చర్యలు**

కేసు నమోదు చేసిన జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓ దర్యాప్తు అధికారి శాస్త్రీయ ఆధారాలను సేకరించి గత మే 8, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పక్కా ఆధారాలతో కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.

**కోర్టు తీర్పు**

ఈ కేసును విచారించిన పోక్సో కేసుల ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కె. వెంకటేష్ నిందితుడిపై మోపబడిన నేరాలు నిరూపితమైనట్లు నిర్ధారించారు. ఈ మేరకు

నిందితుడు అస్గర్ అలీకి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష తోపాటు రూ 35,000 జరిమానా విధించారు. బాధితురాలికి ప్రభుత్వం తరపున రూ 3,00,000/- పరిహారం చెల్లించాలని తీర్పునివ్వడం జరిగింది. నేరస్థులకు శిక్ష పడేలా సమర్ధవంతంగా దర్యాప్తు చేసిన పోలీసు అధికారులను డీసీపీ ముత్యం రెడ్డి అభినందించారు.




## మేడే స్ఫూర్తితో ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రుల ఇంటికి పాదయాత్ర నిర్వహించాలి

### రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్,మే01(ప్రభాత ఉదయం)**


అంతర్జాతీయ కార్మిక దినం మేడే ఉత్సవాలు రాజేంద్రనగర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదిస్తూ సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకొని సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం పోరాడాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు.రాజేంద్రనగర్ మండలం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్ అధ్యక్షతన జరిగిన మేడే కార్యక్రమానికి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మైలార్ దేవ్ పల్లి చౌరస్తా,రాజేంద్రనగర్ మున్సిపల్ జోన్ కార్యాలయం దగ్గర జండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ఎరుపెక్కిన ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఏకమై పోరాడి 8 గంటల చట్టాలను కనీస వేతనాలను ఇతర మౌలిక చట్టాలను సాధించారని ఆయన గుర్తు చేశారు.ఆనాడు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నాలుగు కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు.కార్మిక చట్టాలను సాధించుకోవడానికి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.మేడే దినాన్ని పోరాటాల దినంగా తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికుల సమస్యల మీద పోరాటాలు నిర్వహించాలన్నారు.కార్మికుల అందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలన్నారు.పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని,మేడే సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మే నెలలో మున్సిపల్ కార్మికులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటికి పాదయాత్ర నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచే విధంగా పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.అనంతరం ఆరంగర్ చౌరస్తాలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం మండల అధ్యక్షులు వై.సాయిలు,ఉపాధ్యక్షులు ఏ.రాజు,ఈశ్వర్,శ్రీను,శేఖర్, నరసింహ,రమేష్, సురేష్,జాషువా, సంగీత, సంతోష, పుష్పమ్మ,సునీత,నాగమ్మ,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పదవ తరగతి పాసైన విద్యార్థులకు సన్మానాలు చేసిన సర్పంచ్ గ్రామ పెద్దలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం)**

కొండాపురం గ్రామంలో సర్పంచ్ ఎస్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో మండలం లోనే మొదటి ర్యాంక్ సాధించిన కొండాపురం గ్రామానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ ...గ్రామానికి గర్వకారణంగా నిలిచిన ఈ విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ విజయంతో కొండాపురం గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు తిమ్మరెడ్డి, పద్మ రెడ్డి, నా మల్లేష్, ఎస్ ప్రభాకర్,ఐజా విరేష్, వార్డు మెంబర్ జమన్నా, గట్టు భీమేశ్, ప్రతాప్ లు పాల్గొన్నారు.



## రిపోర్టర్ రఘుపతి రెడ్డి కుమారుడు రఘురాం రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**కొత్తకోట, మే 1 (ప్రభాత ఉదయం)**

మహబూబ్ నగర్ పట్టణంలో బృందావన్ గార్డెన్ లో మక్తల్ తాలూకా నర్వ మండలం రాజు పల్లి గ్రామానికి చెందిన జి అనిత సంజీవరెడ్డి కుమారుడు జి రఘురాం రెడ్డికి మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన రిపోర్టర్ రఘుపతి రెడ్డి కుమార్తె సాహితి ల వివాహ వేడుకలు జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేడు మైలార్‌దేవుపల్లి, హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్‌లో సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్/బండ్లగూడ, మే 1 (ప్రభాత ఉదయం)**

హిమాయత్‌సాగర్ విద్యుత్ సెక్షన్‌లో ఇంటర్‌లింకింగ్, ఫీడర్ బైఫర్కేషన్ పనుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం అంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ రమేష్ తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి. 10:30 గంటల వరకు హైదర్‌షాకోట్ ఫీడర్ పరిధిలో గల వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రస్తా నగర్, తిరుమల గార్డెన్, రాధ రీట్‌పర్స్ ఫేజ్-××, పావని హార్మోనీ విల్లాస్, బచ్పన్ స్కూల్, పాఠశాల, పాఠశాలు, సన్ సిటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన హిమగిరినగర్, గంధంగూడ, వెస్ట్ ఎండ్ కాలనీ, శాంతి నగర్, లక్ష్మీ నగర్, హైదర్‌షాకోట్ విలేజ్ మొదలైనవి, పిడటి కాలనీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన అక్బర్ కాలనీ, సబితా ఇంద్రారెడ్డి నగర్,



పీరంచెరు పాత గ్రామం మొదలైనవి.ఉదయం 10:00 గంటల నుండి 11:00 గంటల వరకు రిచ్‌మండ్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కీర్తి రిచ్‌మండ్ విల్లాలు, పిడటి కాలనీలోని ఏ బి సి డి భాగాలు , స్పెషల్ బ్లాక్‌లు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**మైలార్ దేవుపల్లి లో...**

విద్యుత్ పనులనిర్వహణ పనుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మైలార్ దేవుపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఎండి పల్లి గ్రామ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుండి 11.30 వరకు మైలార్దేవ్పల్లి గ్రామం, ప్రగతి కాలనీ, మొఘల్ కాలనీ, బృహదావన్ కాలనీ, టాటా నగర్, వినాయక్ నగర్, అయేషా కాలనీ, అలీ నగర్, అహ్మద్ నగర్, కింగ్స్ అవెన్యూ, యూసఫ్ గుల్షన్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పీఎం మోడీ సభకు వారి సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలి

### బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.విజయలక్ష్మి

**రాజేంద్రనగర్,మే01(ప్రభాత ఉదయం)**




భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్,మైలార్ దేవ్ పల్లి-2 అధ్యక్షులు వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో మే10న రానున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ హైదరాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా జరగబోయే భారీ సభకు ఏర్పాట్ల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.విజయలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.విజయలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ..బహిరంగ సభకు రాజేంద్రనగర్ డివిజన్ నుంచి 600మంది కార్యకర్తలు, నాయకులు,మోడీ అభిమానులు రావాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణయాదవ్,గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వై.శ్రీధర్, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్,బొక్క బాల్ రెడ్డి,సోల్కర్ రెడ్డి,కోరిని సదానంద్,జోగు రవి,కోరని క్రాంతి,బాబురావు, వాసు,రవి,బాలకృష్ణ, శతజ్ఞ, యాదయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,రజనీకాంత్ గుప్తా,సరిత రెడ్డి,అంబికా, కవిత,రవి, వేణుగోపాల్,యాదయ్య రమాకాంత్,గోపాల్ ముదిరాజ్,జంగయ్య,జ్ఞానేశ్వర్,రఘుమా రెడ్డి,విజయ్ యాదవ్,రాజా రెడ్డి,షేక్ బాషా,నాయకులు పాల్గొన్నారు.

## పోరాడితే పోయేది ఏమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప..

### సమ సమాజ నిర్మాణమే కార్మిక వర్గ లక్ష్యం..
### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

**రాజేంద్రనగర్,మే01(ప్రభాత ఉదయం)**



ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు.అంతర్జాతీయ కార్మిక దినం మేడే ఉత్సవాలు శంషాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకొని సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.సిపిఐ, ఏఐటియుసిల ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి అధ్యక్షతన జరిగిన మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పర్వతాల ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ..నాడు అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ఎరిపెక్కిన ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఏకమై పోరాడి పని గంటల చట్టాలను కనీస వేతనాలను ఇతర మౌలిక చట్టాలను సాధించారని ఆయన గుర్తు చేశారు.ఆనాటి పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు.కార్మిక చట్టాలను సాధించుకోవడానికి నాలుగు లేబర్ కోట్లను రద్దు చేసేవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.మేడే దినాన్ని పోరాటాల దినంగా మార్చి భవిష్యత్తు ఉద్యమాలను నిర్వహించాలని ఆయన తెలిపారు.శంషాబాద్ మండల కేంద్రంలో నర్రగిరి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాను మేడే ఉత్సవాలను నిర్వహించారు.రాల్లగూడ రోడ్డు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన మేడే ఉత్సవాలు జరిగాయి.ఈ మేడే కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,మండల పార్టీ కార్యదర్శి నర్రగిరి,ఏఐటీయూసీ మండల కార్యదర్శి జిలకర రాజు,నరేష్ నాయక్,శీను,రాజేందర్ గౌడ్,రైతు సంఘం నాయకుడు బద్దం శివారెడ్డి,చారి కార్మికులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి

### సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు పిలుపు

**రాజేంద్రనగర్,మే01(ప్రభాత ఉదయం)**




ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం వ్యవస్థపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సభ్యులు పుస్తకాన్ని నర్సింగ్ రావు,మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,లు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ పవన్ దగ్గర,రాజేంద్రనగర్ చౌరస్తా చింతల్ మెట్,ఎర్రబోడ,మైలార్ దేవరపల్లి తదితర ప్రాంతాల్లో 141 వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఎన్నో ఉద్యమాలు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నేడు ప్రపంచీకరణ చేతుల్లో కీలుబొమ్మగా మారిన ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని వాటి రక్షణ కోసం జరిగే పోరాటంలో కార్మికులంతా ఎర్రజెండా నీడలో ప్రభుత్వాలపై తెగించి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.సరిగ్గా 140సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసే పన్నెండు గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు జే.ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె.విజయ ఆనంద్ గౌడ్,మండల కార్యాలయం కార్యదర్శి జి.సత్యం,భారత జాతీయ మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు మునేశ్వరి,సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు సిహెచ్ నర్సిరెడ్డి,జె సదానంద గౌడ్,పాండు,సాబీర్ అలీ,కృష్ణ,శాంతమ్మ,పుష్ప వాణి,మౌనిక,జ్యోతి,బుజ్జి, జిలాని, శ్రీనివాస్, జంగయ్య,రాజయ్య,శంకర్ చారి,అఖిల భారత యువజన సమైక్య మండల నాయకులు రాణి,నవీన్ కుమార్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రేమావతి పేటలో హిందూ సమ్మేళనం

**రాజేంద్రనగర్, మే 1 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతిపేట్ లో హిందూ సమ్మేళనం శనివారం సాయంత్రం 5 గంటలకు జరిగే హిందూ సమ్మేళనం లో ప్రేమావతిపేట్,భవాని కాలనీ,కెన్వర్త్ లోని ప్రతి హిందూ కుటుంబం నుండి హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని బిజెపి నాయకులు వేముల మల్లేష్ కోరారు. ఈ హిందూ సమ్మేళనానికి శ్రీ దుర్గానంద స్వామి, శ్రీ అనంత లక్ష్మి హాజరుకానున్నారని హైందవ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆశీస్సులను స్వీకరించి హిందువుల ఐక్యతను చాటిచెప్పాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు ఈశ్వర్ ,కార్యదర్శి ఉమేష్ చవాన్ కోరారు.




# సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీపై అవగాహన

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దత్తతః మరియు ఫోస్టర్ కేర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం కల్పించడంలో దత్తత , ఫోస్టర్ కేర్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా దత్తతకు సంబంధించిన చట్టలపై అలాగే సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) , జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం, 2015 లోని ముఖ్య అంశాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా దత్తత , ఫోస్టర్ కేర్ పై ఉన్న అపోహలు తొలగించబడ్డాయి. ఈ కార్యక్రమం బాలల సంరక్షణను బలోపేతం చేయడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం మరియు ప్రతి బాలుడు సురక్షితమైన , ప్రేమతో కూడిన కుటుంబంలో పెరగాల్సిన హక్కును ప్రోత్సహించే ముఖ్య వేదికగా నిలిచింది. అదనంగా, పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులు, దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు దత్తత ప్రక్రియ, అవసరమైన అర్హతలు, చట్టపరమైన విధానాల గురించి వివరించారు. దత్తత ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు అందించడంలో మనమంతా భాగస్వాములు కావాలి" అని అన్నారు. అలాగే, దత్తతకు సంబంధించిన దరఖాస్తులు తప్పనిసరిగా మిషన్ వాత్సల్య వెబ్‌సైట్ ద్వారానే నమోదు చేయాలని సూచించారు. పిల్లల శ్రేయస్సు కోసం దత్తత ప్రక్రియ పారదర్శకంగా మరియు సక్రమంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, డీఎం అండ్ హెచ్‌ఓ సంధ్య కిరణ్మయి, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఐసీపీఎస్ సిబ్బంది రవి, సురేష్, పద్మ, ప్రకాష్ సంబంధిత అధికారులు, సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.




# జెండర్ సామానత్వంపై మండల్ స్థాయి టాస్ సమావేశం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం)**

కేటి దొడ్డి మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఆడపిల్లల సమాన్వత సమాఖ్య(టాస్) మండల స్థాయిలో కమిటిని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. టాస్ మండల అధ్యక్షులుగా అఖిల, ఉపాధ్యక్షులుగా భారతి కార్యదర్శి గారమ్య, ప్రధాన కార్యదర్శిగా గీత, కోశాధికారిగా రుచీన, కార్యనిర్వహకులు సింధు, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ సాయికుమార్, కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జెండర్ సమానత్వం పై పిల్లలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఐదు గ్రూపులు చేసి జెండర్ సమానత్వం పై యాక్టివిటీ చేయించడం జరిగింది. అదేవిధంగా కిషోర్ బాలికలకు రాజీలేని సూత్రాలను గురించి చెప్పడం జరిగింది.




# నిజాంపేట్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**సమతుల ఎరువుల వాడకంతో మేలైన లాభాలు..**

**శాస్త్రవేత్తలు డాక్టర్ శాంతి,డాక్టర్ గీత**

**సంగారెడ్డి జిల్లా,మే01(ప్రభాత ఉదయం)**

సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలంలోని నిజాంపేట్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ నుండి శాస్త్రవేత్తలు డా. ఎం. శాంతి,డా. అమరపల్లి గీత హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ... రైతులు పంటలు సాగు చేసేటప్పుడు నాణ్యమైన, అధిక దిగుబడి నాణ్యత సాధించేందుకు ఎరువుల వినియోగంలో మెలకువలు పాటించాలని కోరారు. అలాగే విచక్షణ రహితంగా ఎరువుల వాడకం,అధిక ఎరువులు వాడకంతో జరిగే అనర్థాలు వివరించారు. మేలైన పంటల సాగు విధానాలు,ఆధునిక పద్ధతిలో వ్యవసాయ సాంకేతిక విధానాలు,సమగ్ర పంట నిర్వహణపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. రైతులు సాగులో ఎదురవుతున్న సమస్యలను శాస్త్రవేత్తలతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలు వేసుకోవాలని అన్నారు. సేమ్ టు ఎరువుల వినియోగం పెరిగితే మేలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కావ్య, బాచుపల్లి,నిజాంపేట్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీ,లక్ష్మీకాంత్,రైతులు సప్నానాయక్,సంఘవి సంగయ్య,బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు సన్మానం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం)**



విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది పదవి విరమణ సందర్భంగా శుక్రవారం అడిషనల్ కలెక్టర్ వి లక్ష్మీ నారాయణ ను ఉలిగేపల్లీ గ్రామస్తులు కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లాకు రెవెన్యూ సేవల కోసం రైతులు తన కార్యాలయానికి వెలినా సమస్య పరిష్కారానికై తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ ఉండేవారు. అలాగే ఉలిగేపల్లి గ్రామానికి కూడా చాలా సహాయ సహకారాలు అందించి రైతుల సమస్యలను తీర్చిన గొప్ప అధికారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి తిప్పన్న, మల్దకల్ మండల రెడ్ క్రాస్ సెక్రెటరీ భీముడు, కుమ్మరి చిన్న నర్సింలు , అశ్విని, నరేష్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



# రిపోర్టర్ రఘుపతి రెడ్డి కుమారుడు రఘురాం రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**కొత్తకోట, మే 1 (ప్రభాత ఉదయం)**

మహబూబ్ నగర్ పట్టణంలో బృందావన్ గార్డెన్ లో మక్తల్ తాలూకా నర్వ మండలం రాజు పల్లి గ్రామానికి చెందిన జి అనిత సంజీవరెడ్డి కుమారుడు జి రఘురాం రెడ్డికి మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన రిపోర్టర్ రఘుపతి రెడ్డి కుమార్తె సాహితి ల వివాహ వేడుకలు జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



మే డే పురస్కరించుకుని స్ఫూర్తి భవనం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అంజయ్య నగర్ డివిజన్ నాయకుడు అంజనేయులు సాగర్, స్థానిక నాయకులు

# కార్మికుడి చెమట చుక్కే దేశ ప్రగతికి బాట

**మే డే వేడుకల్లో ఆంజనేయులు సాగర్**

**శేరిలింగంపల్లి : మే 1,(ప్రభాత ఉదయం)**

ప్రపంచ గతిని మార్చే శక్తి కేవలం కార్మికుడి శ్రమకే ఉందని సమాజ నిర్మాణంలో వారి పాత్ర వెలకట్టలేనిదని అంజయ్య నగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఆంజనేయులు సాగర్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా అంజయ్య నగర్ కాలనీలో 'స్ఫూర్తి భవన' వద్ద నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించిన అంజనేయులు సాగర్ కార్మిక లోకానికి సంఘీభావం తెలిపారు. కార్మికుల కష్టం లేనిదే పారిశ్రామిక రంగం అభివృద్ధి సాధ్యం కాదని అభివృద్ధి వెనుక కార్మకుల శ్రమ దాగి ఉందని ఆంజనేయులు సాగర్ కొనియాడారు. ఆత్మ విశ్వాసమే పెట్టుబడిగా పెట్టి ప్రతి కార్మికుడు తన వృత్తిని గౌరవించుకోవాలని నిరంతర కృషితోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అంజనేయులు సాగర్ ఉద్బోధించారు. మనం అనుభవిస్తున్న సౌకర్యాల వెనుక, మనం చూస్తున్న అద్భుత కట్టడాల వెనుక భవన నిర్మాణ కార్మికుల త్యాగం ఉందన్నారు. వారి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు భవన నిర్మాణ కార్మికులతో పాటు వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొని మే డే ప్రాముఖ్యతను చాటిచెప్పారు. స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర కృష్ణ సాగర్, రంగారెడ్డి జిల్లా ప్రజానాట్య మండలి అధ్యక్షుడు సుధాకర్, సురేష్ సాగర్, వేలాద్రి రామకృష్ణ, జి. తిరుపతయ్య, ఎస్. రాజు, ఎస్. బాలస్వామి, చిన్న సాగర్, మహేందర్ సాగర్, శ్రీను, బాలకృష్ణ తదితరులు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు.




పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ తో పాటు ఇతర నాయకులు..

# శ్రామిక శక్తికి వందనం.. అభివృద్ధిలో కార్మికులే కీలకం

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.. చందానగర్‌లో ఘనంగా మేడే వేడుకలు.. పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ.**

**శేరిలింగంపల్లి : మే1, (ప్రభాత ఉదయం)**

శ్రమను గౌరవిద్దాం.. శ్రమను గుర్తిద్దాం.. శ్రమ చేద్దాం" అనే నినాదంతో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలను చందానగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. మేడే పురస్కరించుకొని మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్మికుల గౌరవ సత్కార కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాజీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య మహిళా సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం చికాగోలో మొదలైన పోరాటం నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల పండుగగా మారిందని కొనియాడారు. తమ రక్తాన్ని స్వేదంగా మార్చి అభివృద్ధికి బాటలు వేసే శ్రామికుల భాగస్వామ్యం లేనిదే ఏ దేశమూ పురోగమించదని స్పష్టం చేశారు.

**పారిశుధ్య సిబ్బందిపై ప్రశంసలు:**

మన పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులు మన తల్లిదండ్రులతో సమానమని గాంధీ భావోద్వేగంగా మాట్లాడారు. కరోనా వంటి విపత్కర కాలంలో కూడా ప్రాణాలకు తెగించి వారు చేసిన సేవలు మరువలేనివని వారి ఆరోగ్య భద్రత చూడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్మిక, కర్షక సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇదే క్రమంలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిరియాల రాఘవ రావు కార్మికుల పట్ల చూపుతున్న సామాజిక బాధ్యతను గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సేవా కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, ట్రస్ట్ చైర్మన్ మిరియాల రాఘవ రావు, రఘునందన్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మిరియాల ప్రీతం, రాజన్, శ్రీహరి, ఉదయ్ ఇతర నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం)**




ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసి సమావేశం మందిరంలో ఉపాధి హామీ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో కనీసం 150 మందికి ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. కూలీలకు వేజ్ రేట్ పెరిగేలా పనులు జరగాలని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ట్రాక్ షీట్‌ను క్రమం తప్పకుండా నిర్వహించి, రోజువారీగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనిలో భాగంగా పాఠశాలల్లో,టాయిలెట్స్, కాంపౌండ్ వాల్లు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోని నర్సరీలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయిలో కమ్యూనిటీ సోక్ పిట్స్‌ను పెద్ద సంఖ్యలో అమలు చేయాలని సూచించారు. జాబ్ కార్డ్‌ను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి వ-ఖ్జ తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డి. ఆర్. డి. ఓ ముసాయిదా బేగం,ఆయా మండలాల ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి పురోగతి సాధించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం)**

ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసి సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాపు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మంజూరైన ఇళ్లు,గ్రౌండింగ్, పనుల పురోగతి,నిర్మాణ దశలు, ఇంకా ప్రారంభం కాని ఇళ్లపై తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలో చివరిస్థానంలో ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పురోగతిని వేగవంతం చేసి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళవారం, గురువారం ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి లబ్ధిదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన




ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకురాని వారి మంజూరీలను రద్దు చేసిన చోట, వారి స్థానంలో అర్హులైన కొత్త వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీలను సంప్రదించి ఆసక్తి కలిగిన అర్హులను గుర్తించాలన్నారు. మార్క్ అవుట్ నుంచి బేస్‌మెంట్, స్లాబ్ దశల ద్వారా ఇల్లు పూర్తయ్యే వరకు ప్రతి దశను కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తూ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరును ఎంపీడీఓలు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని సూచించారు. ఐహెచ్‌ఎల్ టాయిలెట్లకు సాంక్షన్ ఆర్డర్లు వెంటనే జారీ చేసి, ఇల్లు పూర్తయ్యే సమయానికి టాయిలెట్ నిర్మాణం కూడా పూర్తయ్యేలా అధికారులు లబ్ధిదారులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లింపులు జరగాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డి. ఆర్. డి. ఓ ముసాయిదా బేగం,ఆయా మండలాల ఎంపీడీఓలు, హౌసింగ్ డి. ఈలు, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**కొత్తకోట, మే 1 (ప్రభాత ఉదయం)**

నర్వ మండలం రాజుపల్లి గ్రామానికి చెందిన జి అనిత సంజీవరెడ్డి దంపతుల కుమారుడు జి రఘురాం రెడ్డి, సాహితీ వివాహం మహబూబ్ లోని అప్పన్నపల్లి లోగల బృందావన్ గార్డెన్ లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, రైతుబంధు మాజీ అధ్యక్షులు దేవరకద్ర కొండారెడ్డి, రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాసులు, బి ఆర్ ఎస్ నాయకులు యుగంధర్ రెడ్డి ,రఘు వర్ధన్ రెడ్డి ,విక్రమ్ సింహారెడ్డి రాజేష్ రెడ్డి, సత్య రెడ్డి పాల్గొన్నారు.

**కొత్తకోటలో...**

కొత్తకోట పట్టణ కేంద్రంలో ఆర్కే ఫంక్షన్ హాల్ లో రామన్ పాడ్ గ్రామానికి చెందిన సందు మాసన్న కుమారుడు



రవికుమార్ నాయుడు వివాహ వేడుకలు జరిగాయి. ఈ వివాహ వేడుకలకు సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి , కల్వకుర్తి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు , నాయకులు మండ్ల రాములు కావాలి జగతి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**నాట వెళ్లి లో...**

కొత్తకోట మండలం నాటవెల్లి గ్రామానికి చెందిన ఎద్దుల



చంద్రకళ నాగరాజు దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్,అరుణ ల వివాహం పెబ్బేరు పట్టణంలో సహారా ఫంక్షన్ హాల్ లో జరిగింది . ఈ వివాహ వేడుకల్లో వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, నాటవెల్లి మాజీ సర్పంచ్ ఎద్దుల కృష్ణయ్య, ఎద్దుల రాములు , అద్వానీ ,శ్రీను, సుధాకర్ యాదవ్, ధనంజయ ,హనుమంతరావు ,రామకృష్ణ, బలరాం, ఎండి ఖాజా లు పాల్గొన్నారు.